## బాటసారుల దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

విశాలాంధ్ర- పులివెందుల: గ్రామీణ ప్రాంతాల మార్గమధ్యలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు బాట సారుల దాహార్తిని తీరుస్తున్నాయి. వేసవి కావడంతో ఎక్కువ దప్పిక పుడుతుంది. అయితే కొంత మంది ప్రజలు వారి విగతజీవ బాంధవుల జ్ఞాపకార్థం కోసం మరికొంత మంది మోక్షం కోసం గ్రామాల మధ్య ఏదైనా చెట్టుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అలవాటు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాలల్లో ఎక్కడా నీరు దొరకని చోట చెట్టుకు బానలలో నీరు నింపుతారు. కాలిబాటన వెళ్లే వారు అలాగే వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి కూలీలు, రైతులు విపరీతమైన ఎండలకు దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం వేసవి కావడంతో మబ్బుచింతలపల్లి క్రాస్ నుంచి గ్రామానికి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో మంది దాహార్తికి ఉపయోగపడుతోంది. వేసవి ముగిసి తిరిగి తొలకరి చినుకుల రాకతో లేదా పదును వర్షాలు వచ్చి వాతావరణం చల్లబడే వరకు చలివేంద్రాలను కొనసాగిస్తారు. గ్రామీణ ప్రాంతాల మార్గ మధ్యలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చడం లో మిక్కిలి దోహదపడుతున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర- పులివెందుల: వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినంద నీయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కొనియాడారు. పట్టణ పరిధిలోని శ్రీరామా థియేటర్ రోడ్డులోని సాయి ఫిజియోథెరపి క్లినిక్ సమీపంలో కొంగనపల్లి లక్ష్మినారాయణమ్మ, వెంకటనారాయణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసులు, కోడలు కృష్ణవేణిల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ప్రజల దాహార్తిని తీర్చుకునే అవకాశం ఉంటుం దన్నారు. ప్రస్తుతం ఎండతీవ్రతతో పాటు ఉష్ణోగ్రతలు కూడా అధికమ య్యాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఉపయోగపడే చలివేం ద్రం ఏర్పాటు చేయడం వల్ల ఉపశమనం లభిస్తుందన్నారు. వేసవి ముగిసే వరకు కృష్ణవేణి, శ్రీనివాసులను స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సికె వెంకటనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు హాలు రవి, చంద్రమౌళి, సంపత్, రవితేజ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు మాది ఫోటో మీదా..ఎన్ని ఎత్తులేసినా చిత్తు చిత్తే: టీడీపీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జగన్ మోహన్ రెడ్డి మీరు రాష్ట్ర ప్రజలకు రాష్ట్రానికి ఏమి చేశారని మీ వారితో ఇల్లు ఇల్లు తిరిగి మీ ఫోటో స్టిక్కర్ అతికించుకుంటున్నారు ఎన్నో సార్లు కరెంటు బిల్లులు పెంచినందుకా ఎన్నోసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచినందుకా ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేస్తామని మాట తప్పినందుకా పేదలకు సన్న బియ్యం ఇస్తామనీ మాట తప్పినందుకా మద్య నిషేధం చేస్తానని మాట తప్పినందుకా పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ఎత్తి వేసినందుకా నిత్యవసర వస్తువులు విపరీతంగా పెంచినందుకా రిజిస్ట్రేషన్ ఫీజులు ఇంటి పన్నులు విపరీతంగా పెంచినందుకా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ ఎత్తి వేసినందుకా అని ప్రశ్నించారు. మీరు ఎన్ని ఫోటోలు అంటించుకున్న ఎన్ని బ్లూ కలర్స్ వేసుకున్న ప్రజలు ఓటు ఎవరికి వేయాలో ఫిక్స్ అయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జులు 5, 28, 22, బండి జయ శేఖర్, గాజులపల్లి రాఘవ, పుట్టుపోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నరసింహ మృతికి కొత్తపు ముని రెడ్డి సంతాపం

**విశాలాంధ్ర-బద్వేల్ :** కమలాపురం నియోజకవర్గానికి చెందిన ఐ టిడిపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా, తెదేపాలో క్రమశిక్షణ గల సైనికుడిగా పనిచేసిన నరసింహ ఆకస్మికంగా మృతి చెందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను అని కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొత్తపు మునిరెడ్డి ఆవేదన, ఆందోళన వ్యక్తపరిచారు. నరసింహ తెదేపా కోసం అహర్నిశలు కృషి చేశారని, అతి పిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని వారు వ్యాఖ్యానించారు. నరసింహ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. అందరితో కలిసిమెలిసి పనిచేసిన నరసింహ మృతితో తన సోదరుడిని కోల్పోయినట్లు ఉందని వారు వాపోయారు. వారి కుటుంబానికి తాము తన వంతు అండగా ఉంటామని కొత్తపు మునిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జగనన్నతోనే అభివృద్ధిసాధ్యం

విశాలాంధ్ర- **అట్లూరు :** సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తోనే అభివృద్ధి సాధ్య మవుతుందని మం డల వైసీపీ నాయ కులు పోతిరెడ్డి రెడ్డయ్య, మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణా రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ (మన్యంవారిపల్లె ఉపసర్పంచ్) మల్లికార్జునరెడ్డిలు పేర్కొన్నారు. సీఎం వైఎస్‌జగన్, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అట్లూరు గ్రామ పంచాయతీలోని అట్లూరు, వరికుంట, గాండ్లపల్లె కాలనీల్లో వాలంటీర్లు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గత నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ క్యాలెండర్, జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్‌లా భావించి లంచాలకు తావులేకుండా కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంతృప్తిస్థాయిలో పథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం జగనన్నకు అండగా ఉంటామని ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించి ప్రతి ఇంటి సభ్యునికి ఫోన్‌కాల్‌కు మిస్డ్‌కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వరికుంట సర్పంచ్ రమణ, అగ్రహారం నరసారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, కొత్తపి నరసింహ, పెంచలయ్య, గంగిరెడ్డి, గాండ్లపల్లె వెంకటేష్, ఉప్పుటూరు షామాలు, జయసింహ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభ బైక్ ర్యాలీ

**విశాలాంధ్ర-చెన్నూరు :** హనుమాన్ శోభ బైక్ ర్యాలీ చెన్నూర్ మండలం నుంచి పెద్ద సంఖ్య లో హిందూ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి హిందూ ఐకమత్యంను చాటి పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక చెన్నూర్ మండల కండ ప్రముఖ్ గాడి భాస్కర్ ఆధ్వర్యంలో భారీగా జరిగింది.

# అధ్వాన్నంగా ఆర్టీపీపీ రహదారి

### ఆందోళనలో వాహనదారులు- పట్టించుకోని అధికారులు- ఎమ్మెల్యే స్పందిస్తారని ఆశ

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ కేంద్రం నుండి ప్రొద్దుటూరుకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారింది. భారీ వాహనాల రాకపోకల కారణంగా రహదారి దెబ్బతిం టోందని ఆర్టీపీపీ ఉద్యోగులు, కార్మికులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ముఖ్యంగా ఆర్టీపీపీ ఉద్యోగులు, కార్మికులు ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారు. అయితే చిన్నదండ్లూరు క్రాస్ వద్ద, రైల్వే గేటు, పెన్నానది ప్రాంతాలలో సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ రోడ్డు ద్వారా ఆర్టీపీపీ, కలమల్ల, చిన్నదండ్లూరు, ఇల్లూరు, గోపులాపురం, మేకలబాలాయపల్లెతో పాటు ముద్దనూరుకు వెళ్లే వాహనాలు నిత్యం సంచరిస్తుంటాయి. అయితే రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ అటు ప్రభుత్వం కానీ ఇటు ఆర్టీపీపీ యాజమాన్యం కానీ పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక, బూడిద రవాణా చేసే వాహనాల రాకపోకల కారణంగానే ఈ దుస్థితి నెలకొందని వారు గుర్తుచేస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమయంలో కింద పడిన పలువురు గాయాలపాలై శతగాత్రులుగా మిగిలిపోతున్నారు. నిత్యం ఈ రహదారి వెంబడి ఆర్టీపీపీ ఉన్నతాధికారులతో పాటు ముద్దనూరుకు వెళ్లే ప్రభుత్వ శాఖల అధికారులు ప్రయాణిస్తుంటారు. రోడ్డు దెబ్బతిన్న విషయం వీరికి తెలిసిందే. అయినప్పటికీ బాగుచేయాలన్న తలంపు వారిలో కలగకపోవడం బాధాకరం. అధిక టన్నేజీ రవాణా కారణంగా రహదారులు ఛిద్రమవుతున్నాయని చెప్పేందుకు ఈ రహదారి ఒక తార్కాణంగా నిలిచిన విషయాన్ని ఉన్నతాధికారులు గ్రహించాల్సి ఉంది. గడప గడపకు కార్యక్రమం పేరిట ఆయా గ్రామాల్లో పర్యటించేందుకు వెళుతున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కూడా ఈ రహదారి వెంబడి ప్రయాణించాల్సి ఉంది. అయినప్పటికీ రహదారి పరిస్థితిలో మార్పు రాకపోవడం గమనార్హం. కనీసం పూర్తిగా దెబ్బతిన్న చోట్లనైనా రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టాలని

## మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ల పంపిణీ

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** పట్టణంలో నాలుగవ సచివాలయం పరిధిలో చితానంద నగర్‌లో ఎంపీటీసీ గురప్ప, సచివాలయము కన్వీనర్ చిన్న గుర్రప్ప ఆధ్వర్యంలో నమ్మకం నువ్వే మా జగనన్న కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఈ నాలుగు సంవత్సరాలలో జగనన్న చేసిన పరిపాలన గురించి, ప్రజలకు అందుతున్న పథకాలను వివరిస్తూ మరొక సంవత్సర కాలంలో జరగబోయే ఎన్నికల యందు మీ ఆశీర్వాదం మెండుగా జగనన్నకు ఉండాలని కోరారు. ప్రతి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి ఆ ఇంటి సభ్యుడు చేత 8296082960 నెంబరుకు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగినది.

## విభజన అంశాలు నెరవేరాలంటే కాంగ్రెస్‌కే పట్టంకట్టాలి: వేలూరు

విశాలాంధ్ర- పులివెందుల: ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం విభజన అంశాలు నెరవేరాలంటే మళ్లీ కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. స్థానిక కాంగ్రెస పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ విభజన సందర్భంగా అప్పటి యుపిఎ ప్రభుత్వం మొత్తం 29రకాల అంశాలను చట్టంచేసిందన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత, కడపకు సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ, విశాఖ-చెన్నై మధ్య పారిశ్రామిక కారిడార్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, దుగరాజపట్నం ఓడరేవు మరికొన్ని ఉన్నాయన్నారు. వీటిలో ప్రధానంగా ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి వంటివన్నారు. కానీ బీజేపీ అధికారం చేపట్టి 8ఏళ్లు కావస్తున్నా ఇంత వరకు విభజన అంశాలల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. దీని వల్ల ఆంధ్రప్రదేశ్ ఎంతో నష్టపోయిందన్నారు. ఇటీవల కాలంలో భారత్‌జోడోయాంత్ర సందర్భం గా ఆంధ్రప్రదేశ్‌లో అడుగిడిన తమ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ కూడా తాము అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలి సంతకం చేస్తానని హామీనిచ్చారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసరాలతో పాటు వంట గ్యాస్ సిలెండరు ధరలు, పెట్రో, డీజిల్ ధరలు ఎన్నడూ లేని విధంగా పెరిగాయ న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలెండరు ధర రూ.500లు, రూ.3లక్షల వరకు రుణమాఫీ వంటి బృహత్తర పథకాలు అమలు చేస్తారన్నారు కావున వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు పట్టంకడతారని శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

## వైయస్సార్ ఏఎఫ్ఏయూ పెయింటింగ్ విభాగ విద్యార్థుల కళా విద్యాక్షేత్ర పర్యటన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ మూడు రోజుల కళావిద్య క్షేత్ర పర్యటనలో భాగంగా కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ పెయింటింగ్ వారు మూడు రోజుల పాటు విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకుల పర్యవేక్షణలో వెళ్ళి మొదటిరోజున, శ్రీరంగం, తంజావూరు, రెండో రోజున తారాసపురం, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, పెయింటింగ్ ఫ్యాకల్టీ విల్బనాథన్ కాలేజీలోని వివిధ విభాగాలకు సంబంధించిన చిత్రలేఖనం, శిల్పం, సిరామిక్ విభాగాల గురించి విద్యార్థులకు వివరించారు. కుంభకోణం, చిదంబరం, నటరాజ స్వామి టెంపుల్, పాండిచ్చేరి కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, భారతీయ పాల్ కలై కూడమ్, ఫైన్ ఆర్ట్స్ కాలేజీలోని అధ్యాపకులను విద్యార్థులను కలిసి అక్కడి కళా నైపుణ్యాల గురించి వాళ్ళు చేసే కళాకృతుల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. అందులో భాగంగా విద్యార్థులు అధ్యాపకులను ఇంటర్నేషనల్ వాళ్ల కాలేజీ యొక్క సాంకేతికతను ఇతర విధానాలను గురించి తెలుసుకున్నారు. పాండిచ్చేరి ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్ పర్యవేక్షణలో ఎంతో ఆసక్తిగా విద్యార్థులకు వివరించారు. చివరి రోజున మహాబలిపురం, పల్లవుల శిల్పకళ వీక్షించి, చెన్నైలోని లలిత కళ అకాడమీ, చెన్నై మ్యూజియం, చోళ మండలం ఆర్ట్ విలేజ్, దక్షిణ చిత్రకళ, ఆర్ట్ గ్యాలరీస్ ను సందర్శించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులకు కల్పించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అంజనేయ ప్రసాద్, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్ర నాథ్ రెడ్డికి పెయింటింగ్ విభాగ అధ్యాపకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెయింటింగ్ విభాగ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వై.మనోహర్ రావు, పెయింటింగ్ విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ పరమశివం, అధ్యాపకులు ఈ. సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సినీ నటి కరాటే కళ్యాణికి సత్కారం

**విశాలాంధ్ర- పోరుమామిళ్ల :** పోరుమామిళ్ల పట్టణమునకు విచ్చేసిన సినీ నటి కరాటే కళ్యాణిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు. చీఫ్ అడ్వైజర్ పిపని రావు, జ్ఞాన సరస్వతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యనమల శ్రీనివాస్ యాదవ్, కళ్యాణి టీం పాల్గొన్నారు.

## అట్టహాసంగా సిద్దవటంలో జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర- **సిద్దవటం :** మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేటలో జగన న్నే మా నమ్మకం కార్యక్రమం ఆదివా రం అట్టహాసంగా జరిగింది. జగనన్న సచివాలయ మండల కన్వీనర్ రాజ శేఖర్ రెడ్డి, సిద్దవటం సచివాలయ కన్వీనర్లు సుబ్బలక్ష్మి, కుప్పం సుబ్బారెడ్డి, మండల యూత్ కన్వీనర్ ఆలం చైతన్య, కో - ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, హాస్పిటల్ డైరెక్టర్ గోపాలస్వామి, వైకాపా నాయకులు సయ్యద్ హిదాయ తుల్లా, రామకృష్ణ, పుల్లయ్య, పృథ్వి, హసన్, ఉమా మహేశ్వర్, వాలంటీర్లు సునీల్, లక్ష్మీ ప్రసన్న, సాగర్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు అందాయా? లేదా? నని అడిగి తెలుసు కున్నారు. అలాగే వారి ఫోన్ తో 8296082960 సీఎం ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో కమతం నాగార్జున, సాంబ, మున్ను, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**విశాలాంధ్ర-బద్వేల్ :** కడప పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సి అచ్చన్న హత్యపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపిం చాలని అందుకు కారణ మైన దోషులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనం నందు ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ డాక్టర్ అచ్చన్న ఎంతో నిజాయితీపరుడని ఆయన హత్యపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని మార్చి 12న అచ్చన్న కిడ్నాప్ అయిన వెంటనే ఆయన కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో దళితులు మైనార్టీల పైన జరుగుతున్న అకృ త్యాల పైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హం వద్ద నిరసన తెలిపేందుకు బయలుదేరిన ప్రజా సంఘాల అఖిలపక్ష నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అందుకు బాదులైనటు వంటి వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు పొంగూరు నాగరాజు డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు గంగనపల్లి నాగార్జున సిఐటియు నాయకులు రాజగోపాల్ కెవిపిఎస్ పట్టణ నాయకులు నగిలిరాయప్ప ఎం నరసింహ పాల్గొన్నారు.

## వైభవంగా పుష్పయాగం

**విశాలాంధ్ర- ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామివారి ఆల యంలో ఆదివా రం సాయంత్రం పుష్పయాగం అం గరంగ వైభవం గా ప్రారంభమైంది. పుష్పయాగం సందర్భంగా ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పుష్పయాగం రాత్రి 9 గంటలకు ముగియనుంది .ఇందులో తులసీదళాలు, మల్లెలు, రోజా, చామంతి, గన్నేరు, నూరువరహాలు, మొగలి తదితర 11 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాతలు 2.5 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రార్థిస్తూ భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాల్లో అర్చక పరిచారకులు , అధికార అనధికారులు , భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.

## ఈ పాఠశాల మాకొద్దు బాబోయ్..

### తల్లిదండ్రుల ఆందోళన

విశలాధ్ర- కొండాపురం: కొండాపురం మండలంలోని చౌటపల్లె సమీ పాన గల ప్రభు త్వ గురుకుల పాఠశాల నం దు వసతులు సక్రమంగా లేకపోవడంతో ఆదివారం పాఠశాల నందు పెద్దఎత్తున విధ్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలను ఉంచాలంటే భయం వేస్తుందని ఇక్కడ మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, నీటి సమస్య తీవ్రంగా ఉందని, భోజనం సరిగా ఉండటం లేదని అంతేకాకుండా పాఠశాలలో విధ్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే హెల్త్ సూపర్‌వైజర్ కూడ గత కొన్ని రోజులుగా లేకపోవడంతో పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారని, ఇక్కడి పిల్లలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రిన్సిపల్ పరిమళ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా స్కూల్‌లో సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పిల్లలను అసభ్యంగా మాట్లాడుతుందని ఇలా అయితే ఈ పాఠశాలలో ఉండలేమని వెంటనే మా పిల్లలను ఇంటికి తీసుకువెళ్తామని ఈ పాఠశాలే మాకు వద్దని టీసీలు ఇప్పించాలని లేకపోతే వెంటనే ప్రిన్సిపల్‌ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు అక్కడికి చేరుకొని విధ్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఇక్కడి సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు. ఆందోళన ఉధృతం కావడంతో వారికి మద్దతుగా సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను, నాగసుబ్బరాయుడు, అభ్యు దయ మానవహక్కుల సంఘం చైర్మెన్ రామాంజనమ్మలు వారికి మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. ఇక్కడికి కొండా పురం ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో చేరుకొని శాంతిభద్రతల సమ స్య తలెత్తకుండా భద్రత ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్‌తో మాట్లాడగా మరుగుదొడ్ల సమస్య, ఆరోగ్య సూపర్ వైజర్ సమస్య ఉన్న మాట వాస్తవమే అని వారిద్దరు రెండు రోజులుగా విధులకు హాజరుకాలేదని అందువల్ల సమస్య తలెత్తిం దని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన తల్లిదండ్రులను కోరారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

విశాలాంధ్ర- **కమలాపురం :** గుండె జబ్బుతో బాధ పడుతూ ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం శ్రీనివాసా ఆసుపత్రి నందు చేరిన కమలాపు రం నియోజక వర్గం వల్లూరు మండలం కొప్పోలి గ్రామ దళితవాడకు చెందిన పెద్దగాళ్ళ సుధాకర్ (వయస్సు 46)ను శనివారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆసుపత్రి కి వెళ్ళి పరామర్శించారు. చిన్న వయసులో సుధాకర్ కు గుండె సంబధిత సమస్య రావడం చాలా బాధకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న వయసులో ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తుండడం వల్ల భయపడాల్సిన అవసరం లేదని మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సాయినాథ్ శర్మ, సుధాకర్ కుమారుడు సురేంద్రకు వారి కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు. అనారోగ్య పరంగా ఇబ్బందులు ఎదురైతే ఎంతవరకైనా ఆర్థిక సహాయం చేసి సుధాకర్‌ను ఆరోగ్య వంతుడుగా వచ్చే వరకు బాధ్యత తీసుకుంటానని సాయినాథ్ శర్మ వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం తో వారిలో ఆనందం వ్యక్తమైంది. ఈ మేరకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం సాయినాథ్ శర్మ అందించారు. ఆయన వెంట కోప్పోలి గ్రామానికీ చెందిన చంద్ర, గణేష్ వల్లూరు చిట్టిబాబు, శివారెడ్డి బాలకృష్ణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నాగరాజ ఆచారి, ఆది శ్రీనివాసులు, నామాల సోదరులు రాజా రమేష్, శివరామిరెడ్డి, సంజీవ్ తదితరులు సుధాకర్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నరసింహ ఆకస్మిక మృతి బాధాకరం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఐటీడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహ ఆకస్మిక మృతి బాధాకరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి పార్లమెంట్ పరిధిలో నరసింహ విశేష సేవలు చేసారని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసింహ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలన్నారు. వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నరసింహ సతీమణి వారి తండ్రి నరసింహులుకి వారి కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతునికి ప్రార్థించారు.

# వలసపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్

### ప్రతి ఇంటికి సీఎం స్టిక్కర్లు- జడ్పీటీసీ బాలయ్య సారధ్యం

విశాలాంధ్ర- **యర్రగుంట్ల :** మండల పరిధి లోని వలసపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర మం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య సారధ్యం వహించారు. ఈ సందర్భంగా వీరు గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్లను అతికించారు. తొలుత వీరికి గ్రామంలో సాదర స్వాగతం లభించింది. పలువురు శ్రేణులు పూలమాలలతో సత్కరించారు. వీరు ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిపై వారికి వివరించే ప్రయత్నం చేశారు. అర్హులైన కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ పథకం అందేలా చూస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జరగనున్న ఎన్ని కల్లో ప్రజలు బాసటగా నిలవా ల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యే సుధీర్, జడ్పీటీసీ బాలయ్య నొక్కివొక్కానిం చారు. ఈ సందర్భంగా స్థానికుల నుండి వచ్చిన స్పందనపై నేతలు సంతోషం వ్యక్తం చేశారు.

**సీఎం సహాయనిధి పంపిణీ:** వలసపల్లె గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహా యనిధి నుండి మంజూ రైన రూ.6లక్షల చెక్కును వీరు అందజేశారు. రామ చంద్రా రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞ తలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్యానికి సం బంధించి పేదలపై భారం పడకుం డా ముఖ్య మంత్రి సహా య నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరవు తుం డడం హర్షనీయమ న్నా రు. తద్వారా పేదలను ఆర్థికంగా ఆదుకు న్నట్లు అవుతుం దన్నారు. కాగా జమ్మల మడుగు మండల పరిధిలోని బొమ్మేపల్లె గ్రామానికి చెందిన ముర్రా సంజమ్మకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5.50లక్షల చెక్కును కూడా ఎమ్మెల్యే అందజేశారు.

# విశాలాంధ్ర

## వైఎస్ఆర్ కడప జిల్లా



## అచ్చెన్న హత్యకేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**విశాలాంధ్ర-కడప రూరల్ :** అచ్చెన్న హత్యకేసులో అనుమానితులను వదిలేసి ఆందోళన కారులపై జిల్లా పోలీసులు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారని,దళిత ద్రోహిగా జగన్ నిలిచి పోకూడదు అనుకుంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని 11న సిఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని విలేకరుల సమావేశంలో అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ సత్తార్, బీఎస్పీ గురప్ప, లోక్‌సత్తా కృష్ణా, సిఆర్పి ప్రసాదరావు, ఎంఆర్ఎఫ్ దస్తగిరి మాట్లాడుతూ డాక్టర్ సి అచ్చన్న హత్య కేసులో అనుమానితులను వదిలేసి ఆందోళన కారులను ప్రజాస్వామ్యతంగా శాంతియుతంగా ఆందోళన చేయ కుండా అడుగడుగునా అడ్డుకుంటూ అత్యంత పాశవికంగా కడప జిల్లా పోలీసులు వ్యవహరించరాన్ని తీవ్రంగా ఖండించారు. శనివా రం జరిగిన ఆందోళనలో పలువురు ఆందోళనకారులకు గాయాల య్యాయి అని, పోలీసులతో తోపులాటలతో స్పృహ తప్పి పడిపోయారని ఇంతటి నిరంకుశత్వానికి పాల్పడాల్సిన అవసరమేముందన్నారు. డాక్టర్ సి.అచ్చన్న హత్యపై శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు కూడా అనుమతిం చకుండా ముందస్తు అరెస్టుల పేరుతో నిరంకుశంగా వ్యవహరించడం ప్రభు త్వ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి చరిత్రలో దళిత ద్రోహిగా మిగిలిపోతాడు అన్నారు. రాష్ట్రంలో దళితులపైన జరుగుతున్న దాడులకు నిరసనగా, అచ్చన్న హత్యను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని మార్చి 11న చలో ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే ఆంజనేయులు, సి సుబ్రహ్మణ్యం, పి చంద్రశేఖర్, జీ వేణుగోపాల్, బాదుల్లా, బి ఓబయ్య, కే మునయ్య, లింగన్న, సిపిఎం నాయకులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## వెలుగుపల్లిలో జగనన్నే మా నమ్మకం

**విశాలాంధ్ర-సిద్దవటం :** మండలంలోని జంగాలపల్లి, వెలుగు పల్లి గ్రామాలలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం ఆదివా రం జరిగింది. జగనన్న సిద్దవటం సచివాలయం కన్వీనర్ కుప్పం సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు మాచనూరు సుబ్బారెడ్డిలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు అందాయా? లేదానని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు ఐదు ప్రశ్నలు వేసి వారి వద్ద సమాధానాలు తెలుసుకుని పుస్తకంలో నమోదు చేశారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వారు అభ్యర్థించారు. అలాగే వారి ఫోన్ తో 8296082960 సీఎం ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయించారు.

## అంజన్న విగ్రహం కేరళ తరలింపు

**విశాలాంధ్ర-తొండూరు:** తొండూరు మండలం నుంచి ఆదివారం 30 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని కేరళకు తరలించారు. మండలంలోని మల్లేల అటవీ ప్రాంతంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని తయారు చేశారు. ఈ విగ్రహాన్ని తయారు చేయడం కోసం ప్రత్యేక శిల్పులను రప్పించారు. పూర్వ కాలం నుంచి కూడా మల్లేల అడవుల్లో అవసరమయ్యే రాయి ఉంది. రోళ్లు, బండలాగుడుపోటీలకు బండలు, ఇసుర్రాళ్లు, కంకల గుండు, దేవతామూర్తుల విగ్రహాలు తదితర వాటికి సంబంధించిన రాళ్లు ఉన్నాయి. ఇటీవల కాలంలో నాగరిత కాస్త అభివృద్ధి చెందిన తర్వాత రెడిమేడ్ వస్తువులు, పరికరాలు మార్కెట్‌లోకి రావడం పట్ల రోళ్లు, విసుర్రాళ్లు, కంకల గుండు వంటి పరికరాలకు స్వస్తి పలికారు. కానీ విగ్రహాలకు మాత్రం మల్లేలరాయినే ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ అపరూపంగా తీర్చిదిద్దిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని తరలించారు.

## టీడీపీ జెండా ఎగరేస్తాం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరులో 2024ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేస్తాం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం వరదరాజుల రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నానని, పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన కష్టపడి పనిచేసి విజయాన్ని చేకూరిస్తామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఇచ్చేది రూ.10అయితే గుంజేది రూ.100అన్న చందంగా ఉందన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ పవనాలు వీచాయని ఇందుకు నిదర్శనం వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనే అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఏదిఏమైనప్పటికి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యతు

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** మండల కేంద్ర పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎంపీపీ సోమిరెడ్డిపల్లె-1 సచివాలయం పరిధిలోని కొత్తూరు, సోమిరెడ్డిపల్లె-3పరిధిలోని నర్సన్నపల్లె గ్రామాల్లో పర్యటించి జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ స్టిక్కర్స్ అంటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేద వారికి ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో నాయకులను, సచివాలయ కన్వీనర్లను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని సంక్షేమ పథకాలు ఆ కుటుంబానికి చేరుతున్నాయా లేదా అని ఆ కుటుంబాన్ని అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, కన్వీనర్లు జోగయ్య, నాగార్జున, నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన చంద్ర రాజేశ్వరరావు

## సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**విశాలాంధ్ర-కడప రూరల్ :** ప్రజల అభ్యున్నతి కోసం సామాజిక ప్రయోజనాల కోసం జరుగుతున్న విప్లవ పోరాటాల అంతరాత్మ చంద్ర రాజేశ్వరరావు అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కొనియాడారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జెండా రాజేశ్వరరావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైగా పీడిత తాడిత ప్రజల సేవలో ఆయన రాజకీయ జీవితం అజేయమైనదిగా నిరూపితమైనది. ప్రజాసంఘాలను నిర్మించి, అన్నిరకాల దోపిడి రూపాలపై ప్రజాశ్రేణులు మిలిటెంట్ పోరాటాలు చేసే దిశకు నడిపించడం ద్వారా బలమైన తిరుగులేని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కోసం గట్టి పునాదులు వేసిన వైతాళికుల్లో ప్రముఖులు చంద్ర రాజేశ్వరరావు అన్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్న రోజుల నుండే రాజేశ్వర రావు రాజకీయ పరిణామాలను చేయడం. ప్రారంభించారు. 1930వ దశకంలో స్వాతంత్ర్యోద్యమంతో ఆకర్షితులైనారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విజ్ఞానశాస్త్రంలో 'పట్టా' కోసం ఆయన తండ్రి కీశ్వరరావును బెనారస్ పంపిన రోజుల్లో ఆయన అక్కడి 'మార్క్సిస్టు స్టడీ సర్కిల్' పట్ల ఆసక్తిని పెంచుకుని, క్రమంగా 'కమ్యూనిస్టు పార్టీ' సభ్యులైనారు. ఆ తరువాత వైద్య శాస్త్ర అధ్యయనం కోసం తండ్రిగారు. ఎంతో ఆశతో ఆయన్ని విశాఖపట్టణం పంపారు. కార్మికోద్యమం ఉత్సాహవంతుడైన యువ రాజేశ్వరరావును అమితంగా ఆకర్షించింది. అక్కడ కూడా స్వంత జిల్లా అయిన కృష్ణాలో అతి కరులైన ఫ్యూడల్ దొరలకు, జమీందార్లకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించే విశ్వాసాన్నీ, చైతన్యాన్నీ రైతాంగంలోనూ, గ్రామీణ పేద ప్రజానీకంలోనూ రాజేశ్వరరావు మేల్కొలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం జరపడం ద్వారా 2500 ఎకరాల జమీందారు మిగులు భూములను భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు పంచడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ నిర్మాతపీడిత ప్రజల జననేత చంద్ర రాజేశ్వరరావు ఆశ సాధన కోసం కృషి చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వేణు గోపాల్,పి చంద్రశేఖర్, సి.సుబ్రహ్మణ్యం, కెసి బాదుల్ల వి.గంగా సురేష్, జిల్లా సమితి సభ్యులు బి.దస్తగిరి, కె.మునెయ్య, సుధాకర్, బి.ఓబయ్యా, నాయకులు ఎస్కే మైనుద్దీన్, సంజీవ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## దప్పిక తీరుస్తున్న మజ్జిగ చలివేంద్రాలు

**విశాలాంధ్ర-పులివెందుల:** పులివెందుల పట్టణంలో రెండు చోట్ల ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. వేసవిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ స్థానిక పాత జూనియర్ కళాశాల వద్ద, అలాగే స్థానిక వైఎస్సార్ సర్కిల్ (పాతబస్టాండు) వద్ద కౌన్సిలర్ కోడి రమణలు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ కేంద్రాలు కొనసాగుతుండటంతో ప్రజలకు వేసవి నుంచి కాస్త ఉపశమనం లభిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల సహకారంతో ఈ మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్లు కిశోర్, రమణలు తెలిపారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాలను కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

## ఘనంగా మైదుకూరు మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - మైదుకూరు :** మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూర్ చంద్ర 57వ సంవత్సర జన్మదిన వేడుకలను ఆదివారం మైదుకూరులో ఆయన స్వగృహంలో పార్టీ నాయకులు శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నాయకులు కార్మికులు మున్సిపల్ సిబ్బంది మాచనూరు చంద్ర చేత కేకుకట్ చేయించారు.చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. ప్రజల మనిషి స్వయంకృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజల్లోను పార్టీలోను నిజాయితీపరుడుగా గుర్తింపు పొందిన చంద్ర భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఆంధ్రప్రదేష్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరిం చుకొని పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో హైటెక్ ఫయాజ్ 50మంది దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. దాత హైటెక్ ఫయాజ్ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు దాన ధర్మాలు చేసి ఆ అల్లాహ్ దీవెనలు పొందా లని అన్నారు. ప్రతి ఒక్కరు అల్లా నడిచిన మార్గంలో నడవాలని పేర్కొన్నారు. తమకు తోచినంత సహాయం చేయాలని కోరారు. దుస్తులు పంపిణీ చేసిన హైటెక్ ఫయాజ్‌ను షాకీర్‌హుస్సేన్, మహమ్మద్ బాషాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ బాషా, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మికిషోర్, వెంకట సుబ్బయ్య, హనుమంతు, అల్తాఫ్, భద్రుడుతో పాటు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర పరిశీలన వసతి గృహంలో ఉచిత నేత్ర పరీక్షలు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ వారు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కం టి పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి సాయిగ్రెస్ పాల్గొని ఈ కార్యక్రమం ఉదేశించి మాట్లాడు తూ మానవ సేవ మాధవ సేవ అని అన్నారు. బాలురకు నేత్ర పరీక్షలు డాక్టర్. జె.లక్ష్మీ, డాక్టర్. తేజ, సీనియర్ అడ్వకేట్ డా.జె ప్రభాకర్, వైస్ ప్యాట్రాన్ రెడ్ క్రాస్ సొసైటీ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమం చేసిన వారిని అభినందించి భవిష్యత్‌లో ఈ సామాజిక సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని కొనియాడారు. ఈ సందర్భంగా బాలురకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సూపరింటెండెంట్ వీరయ్య, వారి బృందం, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ధరల పతనంతో టమోటా రైతు విలవిల

**విశాలాంధ్ర-తొండూరు:** ధరల పతనంతో టమోటా రైతు విలవిలలాడుతున్నాడు. గిట్టుబాటు ధర లభించని కారణంగా వాటిని మూగజీవాలకు అప్పగించడం హృదయవిదారకరం. టమోటా ధరలు ఎప్పుడు పెరుగుతాయో ఎప్పుడు పతనమవుతాయో తెలియని పరిస్థితి. ఒక్కోసారి కిలో టమోటాలు రూ.70నుంచి రూ.80ల వరకు పలుకుతాయి. మరొకరాసి అవి అట్టడుగుస్థాయిలో చేరతాయి. ప్రస్తుతం కిలో టమోటా ధర రూ.8నుంచి రూ.10లు పలుకుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో టమోటా రైతు బతుకు దయనీయస్థితిలో ఉంది. టమోటా సాగుకు సీజన్ అంటూ ఉండదు. అటు ఖరీఫ్ ఇటు రబీ రెండు సీజన్లలో కూడా సాగు చేస్తారు. నీటి వసతి ఉన్న రైతు మాత్రమే టమోటా సాగుకు ఉపక్రస్తాడు. ఈ ప్రాంత నేలలు కూడా బాగా అనుకూలించడంతో ఎంతో కొంత విస్తీర్ణంలో టమోటా వేస్తారు. సాగుకు పెట్టుబడి కాస్త తక్కువ అయినా సస్యరక్షణ చర్యల ఖర్చు మాత్రం ఎక్కువగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. కానీ టమోటాలను నిల్వ చేసుకునే అవకాశం ఉండదు. ధర ఉన్నా లేకున్నా వాటిని విక్రయించుకోక తప్పదని రైతులు తెలిపారు. నారు లేదా విత్తనం ద్వారా టమోటా సాగు చేస్తారు. నెల పైరు తర్వాత సుమారు ఒకటిన్నర నెలకు కాపు దశ మొదలవుతుంది. కాపుదశ మొదలవగానే కోత ప్రారంభిస్తారు. ఇలా రెండు నెలల పాటు టమోటా కోత సాగిస్తారు. ఇతర ప్రాంతాలకు కూడా టమోటాలను ఎగుమతి చేస్తారు. ధర ఉంటే పంట ఉండదు, పంట ఉంటే ధర ఉండదు అన్న సామెత చాలా కాలం నుంచి రైతులను వెంటాడుతోంది. దిగుబడి మొదలయ్యే వరకు పంటను కంటికి రెప్పలా చూస్తారు. దిగుబడి చేతికందే సమయానికి ధరలు పతనమైతే ఆ రైతు పరిస్థితి దయనీంగా ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో టమోటా రైతు గిట్టుబాటుధర లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారడు. మరికొంత మంది రైతులు టమోటాలను రోడ్లపైనే పారవేస్తున్నారు. ఇంకా కొంత మంది రైతులు మూగజీవాలకు అప్పగిస్తున్నారు. చక్రాయపేట మండలంలో ధర గిట్టుబాటుకాని నేపథ్యంలో ఓ రైతు తన టమోటా పంటను మూగజీవాలకు అప్పగించడం హృదయవిదారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టమోటా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, అధికారులు చొరవ చూపాలని సాగు రైతులు కోరుతున్నారు.

# డ్యాన్స్ ఆడనిదే డొక్కాడదు..

## బతుకుపోరులో శ్రమిస్తున్న కళాకారులు

**విశాలాంధ్ర-పులివెందుల:** డ్యాన్స్ ఆడనిదే డొక్కాడని బతుకులు ఇంకా సమాజంలో కన్పిస్తూనే ఉన్నాయి. బతుకుపోరులో చిరు కళాకారులు శ్రమిస్తూనే ఉన్నారు. సమయం సందర్భానుసారంగా కొంత మంది చిరు కళాకారులు పొట్టకూటి కోసం ఊరూరా తిరుగుతూనే ఉన్నారు. వీరు ఎక్కువగా వివాహాలు, జాతరలు, తిరునాళ్ల వంటి సందర్భాలల్లో నృత్యం చేయడం వారి దైనందిన చర్య. డ్యాన్స్ ఆడటంలో వారికి వారే సాటి అని చెప్పవచ్చు. ఇప్పటికీ ఎంతో మంది చిరుకళాకారులు వారి వృత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారంటే అతిశయోక్తికాదు. పూర్వం రాచరికపు పాలనలో అంతపుర రాణివాసపు కాంతల వినోదం కోసం అప్పట్లో నర్తకీమణుల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేవారు. కాలక్రమేణా రాజులు పోయారు మంత్రులు సామంతులు కనుమరుగయ్యారు. అదే తరహాలోనే నాటి కాలం నుంచి నేటి నవీనయుగం వరకు కొంత మంది మహిళామణులు డ్యాన్స్‌మీద ఆధారపడి బతుకుపోరులో శ్రమిస్తున్నారు. దరిద్రుడికి వడగళ్లవాన తోడు అన్నట్లు వారి దురదృష్టంకొద్దీ గతంలో రెండేళ్ల పాటు కరోనా మహమ్మారి తిష్టవేయడంతో వివాహాలు పరిమిత సంఖ్యలో చేసుకోవాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది. దీంతో వారి గిరాకీలకు అప్పట్లో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సీజన్‌పరంగా వారి ప్రదర్శనలకు ఆటంకం కలిగితే వారు ఎంతో నష్టపోతారు. అలాంటి వారందూ రెండేళ్ల పాటు ఎలాంటి కార్యక్రమాలు లేకపోవడంతో నిరాశ్రయుల య్యారు. ఇప్పుడు కరోనా నుంచి తేరుకోవడంతో మునుపటి వలే మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వివాహాల సమయంలో వారికి కాస్త గిరాకీ రావడంతో చిరుకళాకారులకు కాస్త ఊరటనిస్తోంది. కాగా రంగస్థల కళాకారులు, డప్పు కళాకారులు తరహాలో వీరిని కూడా ఆదుకుంటే కాస్త ఊరట లభిస్తుందని సమాజం వ్యాఖ్యానిస్తోంది. కావున చిరు కళాకారులను కూడా ప్రభుత్వం గుర్తించి వారిని కూడా సమాజంలో ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం స్పందించాలని ఆశిద్దాం.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లె:** ఈతకు వెళ్లి మృత్యుకు హరం లోకి జారుకున్న మృతుల కుటుంబాలను కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి తులసి రెడ్డి ఆదివారం పరామర్శించారు. వేంపల్లె మండలం అలవలపాడు గ్రామ సమీపంలో జిఎన్ఎస్ఎస్ కాల్వలో పడి తుమ్మలూరు సాయి సుశాంత్, తుమ్మలూరు సాయితేజశ్రీ, జాయయ్యలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా వేసవిలో ఈతకొట్టాలని చాలా మందికి ఉత్సాహంగా ఉంటుందన్నారు. గతంలో అంటే మూడు దశాబ్దాల క్రితం ఈత నేర్చుకోవాలంటే మునగ, గోడు బెండ్లు ఉపయోగించేవారు. అనతరం వారు ఈత కొట్టడం నేర్చుకుంటారన్నారు. నేటి కాలంలోఅవేవీ లేకుండా తెలిసో తెలియక నీటిలోకి దిగడం వల్ల ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నా రు. ఇందుకు జిఎన్ఎస్ కాల్వలో పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఓ ఉదాహరణ అన్నారు. ఇప్పటికైనా పెద్దలు గమనించి ఈతకు వెళ్లాలనుకునే చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. లేదా చిన్నారులను వెంటబెట్టుకుని వెళ్లి వారికి ఈత నేర్పించడం ఉత్తమమని తులసిరెడ్డి వెల్లడించారు.

**రూ.5లక్షల ఆర్థికసాయం అందించాలి:** వేంపల్లె మండలం అలవలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనిలో ఆదివారం ఈతకు వెళ్లి మృతి చెందిన సాయి సుశాంత్, సాయితేజశ్రీ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు చొప్పున ఆర్థికసాయం అందించాలని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే జానయ్యకు 6నెలల క్రితం వివాహమైందన్నారు. భర్తను కోల్పోడంతో ఆమె నిరాశ్రయురాలవుతుందన్నారు. జానయ భార్యకు ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎంఐసిఎస్‌లో విప్లవాత్మక మార్పులు

**విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :** కోత లేకుండా కార్డియాక్ సర్జరీ నిర్వహిస్తున్నామని, ఎంఐసిఎస్‌లో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని ప్రముఖ కార్డియో థొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ పి ధీరజ్ రెడ్డి తెలిపారు. ఆదివారం అరుణాచల్ హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె శస్త్ర చికిత్సలో అందరికీ కలిగే భయం జాతి మధ్య భాగంలో కోత వేయడం వల్ల భారీ మచ్చ ఏర్పడుతుందని. ఆధునిక వైద్యంలో కోత లేకుండా ఛాతి మధ్య భాగంలో శస్త్ర చికిత్స చేయడం అనేది నూతన వైద్య విధానం వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. ఇందు కోసం రోబోటిక్ సహాయంతో, థొరా కోస్కోప్ కెమెరాలు ఉపయోగించి చాతిలోకి ఎడమ లేదా కుడి వైపున రెండు నుంచి మూడు అంగుళాలు చిన్న కోత ద్వారా శస్త్ర చికిత్స చేస్తున్నామని చెప్పారు. ఎంఐసిఎస్ వల్ల కణజాల గాయాని తగ్గిస్తుంది, రక్తం నష్టం కాకుండా చేస్తుంది, రక్తమార్పిడి పెద్దగా అవసరం ఉండదని పేర్కొన్నారు. తక్కువ సమయంలో శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి వంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఐసీయూలో ఎక్కువ కాలం ఉండనవసరం లేదని చెప్పారు. రెండు నుంచి నాలుగు రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చని పేర్కొన్నారు. చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అపోలో ఆసుపత్రి సీనియర్ జనరల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, జనరల్ మేనేజర్ బాల భాస్కరరావులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అవుతుందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగిశెట్టిపల్లె, డిరసవంచ పంచాయతీల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్‌యాదవ్‌లు కలిసి జగనన్నే మా భవిశ్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు చిన్నారులకు ఎమ్మెల్యే ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ రామగోవిందా రెడ్డి మా నమ్మకం నువ్వే జగనన్నా అనే బ్యాగును స్వయంగా ధరించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించాలనే లక్ష్యంతోనే ప్రతి ఇంటికి వెల్లాలని జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని నియోజికవర్గంలోని అన్ని మండలాలలో ప్రతి పంచాయతీలో వైకాపా ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లుతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే అది ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం అన్నారు. ప్రజల్లో వచ్చే ఆదరణ చూడలేకనే ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డ్ చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కూనపూలి రాజానాయుడు యాదవ్, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి కుమారుడు బిజివేముల మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు వాకమళ్ల అనంతరెడ్డి, రాళ్లపాటి, అమీర్, బసిరెడ్డి చిన్నకృష్ణారెడ్డితో వైకాపా నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర

## అన్నమయ్య జిల్లా



### వైభవంగా సీతారాముల ఊరేగింపు

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** మండలం ఓబనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బయనపల్లి లో సీతా రాముల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంగ రంగ వైభవంగా ఊరేగింపు, వసంతోత్సవం, తెప్పోత్సవం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్తు దీపాలం కరణలతో అలంకరించారు. వినూత్నశైలిలో బాణసంచా (టపాసులు) పేలే దృశ్యం చూపరులను ఆకట్టుకున్నాయి. స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకోవడం జరిగింది. తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కొన సాగించారు. బయనపల్లిలో సీతారాముల ఉత్సవాలు మరోభద్రాద్రి,ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలను తలపించాయి.

### ఆర్డీవో ఆదేశాలు బే ఖాతర్
#### కొనసాగుతున్న దురాక్రమణలు

**విశాలాంధ్ర -రామసముద్రం:** మండలంలోని మినికి గ్రామంలో వంక పరంబోకులు కాల్వ దురాక్రమములు ఆగడం లేదు గడచిన మూడు నెలల క్రితం మదనపల్లి ఆర్డీవో మురళి మినికి గ్రామంలో దురాక్రమ స్థలాలను పరిశీలించారు. ఆక్రమణ కు గురైన ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి పంచాయతీ తన ఆధీనంలో తీసుకోవాలని అప్పటి తహసిల్దార్ విశ్వేశ్వర శాస్త్రి వీఆర్ఓ పాపారాయుడు లను ఆదేశించారు. అయితే ఇంతవరకు రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు తిరిగి దురాక్రమన పర్వం కొనసాగుతోందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా వంక పరం బోకులు కాలువపరం బోకులు ఆక్రమణ కాపాడాలని కోరుతున్నారు.

### శ్రీమంతం వేడుకల్లో గడికోట మోహన్ రెడ్డి

**విశాలాంధ్ర-రామాపురం :** రామాపురం మండలం లోని నల్లగుట్టపల్లి గ్రామం సింగిల్ విండో అధ్యక్షుడు రైతు సలహా మండలి అధ్యక్షులు అయోధ్యపురం పెద్దిరెడ్డి కోడలు శ్రీమంతం వేడుకలలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆశీర్వదించి ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్యపురం నాగభూషన్ రెడ్డి, వైస్సార్సీపీ స్టేట్ వింగ్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బా రెడ్డి, గడికోట యోగంజనేయరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, కిషోర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :** మండల పరిధిలోని గద్ద గుండ్ల రాచపల్లిలో ఆదివారం ఉదయం 43 వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వెంకట్రామ రాజు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెంకట్రామ రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు రైతులకు ఎంతో మేలు జరుగుతోందని , రాబోయే ఎన్నికల్లో కూడా మళ్ళీ బీజేపీ ప్రభుత్వానికి పట్టం కట్టి భారత దేశాన్ని మరింత అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస రాజు, జిల్లా కార్యదర్శి ఆనంద గజపతి రాజు, మాదా రమేష్ రెడ్డి, చెన్న కృష్ణయ్య, చెంచర్ల ఆంజనేయులు, షేక్ ఫయాద్ బాషా, నాగముని, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర-చిట్వేలి :** ఎవరైనా పిల్లలు 0 నుండి 18 సంవత్సరాల వయసు మధ్యగల పిల్లలకు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు లేని పిల్లల ఆర్థిక లేదా ఇతర అనగా పిల్లల వైద్య విద్య మరియు అభివృద్ధి అవసరాలు తీర్చడానికి కొంత సహాయం అందించడానికి కేంద్ర ప్రాయోజిత పథకం అయినటువంటి మిషన్ వాత్సల్య స్కాలర్షిప్ అందించడం జరుగుతుంది. ఇది కొన్ని షరతులతో కూడుకొని ఉంటుంది. ఈ స్పాన్సర్షిప్ ద్వారా పిల్లలకు నెలకు రూ.4000 అందించడం జరు గుతుంది. ఈ పథకము కేంద్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లల వరకు ధరఖాస్తు చేసు కోవచ్చు ఈ పథకానికి సంబంధించిన పత్రాలు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రం స్టడీ సర్టిఫికేట్ కుటుంబంలో తల్లి కానీ తండ్రి కానీ ఎవరు చనిపోయి ఉంటే వారి మరణ ధృవీకరణ పత్రం కోవిడ్ ద్వారా చనిపోయి ఉంటే కోవిడ్ పాజిటివ్ రిపోర్టు డెత్ సర్టిఫికెట్ తీసుకొని స్థానిక అంగన్వాడి కార్య కర్త ద్వారా దరఖాస్తు చేసుకావాలని హాస్టల్స్ లో కానీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే పిల్లలకు ఈ పథకం వర్తించదు.

### నేడు స్పందన

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 10 న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు.

## ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై పోరు బాట
### సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

**విశాలాంధ్ర -రాజంపేట:** దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి బిజెపి వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఉదయం రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో ఈ సికిందర్ అధ్యక్షతన జరిగినటువంటి సిపిఐ నియోజకవర్గ సమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. అంతకుముందు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 29వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయని, బిజెపి కార్పొరేట్ మతోన్మాదం విధానాలను ప్రజలలో ఎండగట్టాలన్నారు. ఆర్థిక విధానాలు దేశాన్ని మొత్తం ఆదానికి అప్పజెప్పడానికి నరేంద్ర మోడీ ప్రయత్నం చేయడం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల నుండి అదానీ గ్రూపు వారికే దారా దత్త చేయడం చూస్తున్నామన్నారు. మరోవైపు అధిక ధరలు నిరుద్యోగం ప్రైవేటీకరణ జీఎస్టీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒకవైపున మతోన్మాదం పేరుతో పౌరసత్వం ఢిల్లీలో దాడులు మతమార్పిడులు మైనార్టీలపై దాడులు దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ప్రజలలో ఎండగట్టాలని, పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హెూదా ఇస్తామని విభజన హామీలను అమలు చేస్తామని చెప్పినా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు కరణ ఆపాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టనష్టాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతూ ఆర్థిక ఇబ్బందులకు పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రశ్నించే వాడే ఉండకూడదనే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గమని వీటన్నిటి పైన ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రచార కార్యక్రమాలకు ప్రజలు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, విశ్వనాథ నాయక్ , ఎమ్మెస్ రాయుడు,టి రెడ్డయ్య, మహమ్మద్, నాగేశ్వర్, గంగయ్య , బ్రహ్మయ్య , వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**విశాలాంధ్ర- రామసముద్రం:** సంక్షేమం అభివృద్ధి వైకాప ప్రభుత్వం ధ్యేయమని రామ సముద్రం ఎంపీపీ డాక్టర్ బి.ఎం కుసుమకుమారి జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రాగి మాకుల పల్లె పంచాయతీ సానిప్పల్లె గ్రామంలో జడ్పిటిసి 5 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డుకు నిధులు ఇచ్చారు సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ము రెండు కళ్ళు లాగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని కొనియాడారు. గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన పథకాల గురించి తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి పార్టీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య లక్ష్మి, సర్పంచ్ స్వర్ణకుమారి , శ్రీరాములు, వైకాపా నాయకులు చెంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎపిఎండిసి ఎండితో మాకు ప్రబొజల్ రాలేదని చెప్పించండి : జనసేన

**విశాలాంధ్ర రైల్వేకోడూరు :** మండల కేంద్రంలోని టోల్ గేట్ వద్ద ద్వజారెడ్డి తన సొంత నిధులతో ఆర్టీసీ బస్సు షెల్టర్ నిర్మించానన్నారు, సొంత నిధులతో నిర్మించి ఉంటే ఆర్టీసీ బస్సు షెల్టర్ కొరకు రూ.80 లక్షలతో ఎపిఎండిసి ఎండికి ప్రబొజల్ ఎందుకు పెట్టారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ప్రశ్నించారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ ద్వజారెడ్డి చెప్పింది నిజమే అయితే ఎపిఎండిసి ఎండితో మాకు ప్రబొజల్ రాలేదని చెప్పించండి అప్పుడు తలవంచు తానన్నారు. జనసేన ప్రతి సవాల్ను, ఛాలెంజ్ ను స్వీకరిస్తుందన్నారు. నీవు రూపాయి గౌరవం ఇస్తే మేము వంద రూపాయల సంస్కారం ఇస్తామన్నారు.రెచ్చ గొట్టే మాటలు మానుకోవాల న్నారు. పరువు నష్టందావా మీరే కాదు, మేము కూడ పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిం చారు. జనసేన పార్టీ ముస్లిం సోదరులకు వ్యతిరేకం కాదు ఎప్పుడూ ముస్లిం సోదరులకు అండగా ఉంటుందన్నారు. నమ్మకానికి, విశ్వసనీయతకు మారుపేరు అటువంటి జనసేనపార్టీ నాయకులను విమర్శించడం సరికాదన్నారు.కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన ఎపిఎండిసి నిధులు కోట్లాది రూపాయలను పార్లమెంట్ సభ్యులు చిత్తూరు జిల్లా అభివృద్ధికి తరలించుకుపోతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు గాని, నాయకులు గాని నోరు మెదపకపోవడం దారుణం అని విమర్శించారు. ఈ సమావేశంలో జనసేన నాయకురాలు సర్పంచ్ కారుమంచి సంయుక్త, నాయకులు పగడాల వెంకటేష్, గంధంశెట్టి దినకర బాబు, ముద్దపోలు రామసుబ్బయ్య, పగడాల చంద్రశేఖర్, దాసరి వీరేంద్ర, వరికూటి నాగరాజు, కనుపర్తి శంకరయ్య, కొక్కంటి మహేష్, బీదం నవీన్ కుమార్, యానాదయ్య, తదితరులు పాల్గొని విమర్శించారు.

### ఏ ముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటికి స్టిక్కర్లు వేస్తారు

**విశాలాంధ్ర-మదనపల్లి:** సమాజంలోని అన్ని వర్గాలను జగను దారుణంగా మోసం చేశాడని భవిష్యత్తు అనేది లేకుండా రాష్ట్రాన్ని అంధ కారం చేశాడని విమర్శించారు. బీసీలకు 34% ఉన్న రిజర్వేషన్లు 27% కి తగ్గించి బీసీలను దారుణంగా వంచించాడని అందువలన స్థానిక సంస్థలలో 10 పదవులు బీసీలు కోల్పోయారని అందుకు. సీఎం జగన్మోహన్ రెడ్డిని నమ్మాలా అని. వెంకటేష్.. ప్రశ్నించారు ఎస్సీలకు ఇచ్చే సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి తన సొంత పథకాలకు వినియోగించాలని ఎస్సీ సప్లై నిధులు 15% మళ్ళించడం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేశాడని తద్వారా దళితులకు ఇచ్చే సబ్సిడీ రుణాలు మంజూరు కాకుండా పోయాయని అందుకు ఎస్సీలో అతని నమ్మాలా అని ప్రశ్నించారు. రంజాన్ కి ఇచ్చే రంజాన్ తోఫా రద్దుచేసి మైనార్టీలను మోసగించాడని మైనార్టీలను విదేశీ విద్యకు దూరం చేశాడని దుల్హన్ పథకం అమలు చేయలేదని భయపడ్డారు. 74% పూర్తయిన పోలవరం ప్రాజెక్టు పనులను చేయకుండా నాలుగు సంవత్సరాలలో నాలుగు పర్సెంట్ కూడా చేయలేదని అందుకు అతని నమ్మాలా అని చెప్పారు. తన బాబాయ్ హత్య కేసులో సొంత చెల్లెలు షర్మిల సునీత అతని నమ్మడం లేదని కేసులు ముందుకు సాగినీకుండా జగన్మోహన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని వాళ్ళు చెప్పారని బావ అనిల్ తల్లి విజయమ్మ కూడా చివరికి అతని నమ్మడం లేదని ప్రజలు ఎందుకు అతని నమ్మాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు మాజీ మండలాధ్యక్షుడు జీకే వెంకటరమణ గంగారపు నవీన్ చౌదరి ఉప్పుతోళ్ల వెంకటరమణా బద్దెల రాజన్న లక్ష్మీపతి దొరవారు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలు : ఎమ్మెల్యే



**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రైతన్నలు పండిస్తున్న పంటలకు మెరుగైన, గిట్టుబాటు ధరలను జగన్ ప్రభుత్వం కల్పిస్తోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గతంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో రైతుల రుణాలను అణా పైసాతో సహా మాఫీ చేస్తామని, బంగారు రుణాలను కూడా మాఫీ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా రైతన్నలను నిలువునా మోసం చేశారన్నారు. వైఎస్ జగన్ ఎన్నికల మ్యానిఫెస్టో లో రైతులకు పెట్టుబడి నిధి క్రింద ఏడాదికి రూ 12500/- చొప్పున నాలుగేళ్లు అందచేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన దానికన్నా మిన్నగా ఏడాది కి రూ 13500/- చొప్పున ఐదేళ్ల పాటు రూ 67,500/- ను పెట్టుబడి నిధిగా అందచేస్తోందన్నారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయాన్ని అందచేస్తోందన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి ఆలోచించ లేదన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతన్నల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. దేవుడి దయవల్ల డిసెంబర్ మాసంలో వేసిన వేరుశనగ పంట మంచి దిగుబడి వచ్చిందన్నారు. దీంతో జగన్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిరూపణ అయిందన్నారు.చంద్రబాబు మొత్తం 14 ఏళ్ల పాలనలో 12 ఏళ్ల పాటు తీవ్ర కరవు పరిస్థితులు నెలకొని ఉన్నాయని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఐదేళ్ల పాలనలోనూ, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్ళ పాలన లో సంవృద్ధిగా వర్షాలు పడ్డాయంటే మంచి పాలనలుకు సంకేతంగా అర్థమవుతోందన్నారు. నివార్ తుపాన్ తో పంటలు దెబ్బతింటే చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాయచోటి నియోజక వర్గానికి రూ 50 కోట్ల మేర పరిహారం అందించి రైతులకు జగన్ ప్రభుత్వం అండగా నిలవడం గొప్ప విషయమని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

### విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**విశాలాంధ్ర- మదనపల్లి :** కుటుంబ కలహాలతో వాసన తాగి బీటెక్ విద్యార్థిని ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన కురబలకోట మండలంలో చోటుచేసు కుంది. ఇందుకు సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అంగళ్లు పంచాయతీలోని నంది రెడ్డి గారి పల్లి సమీపాన ఉన్న అమ్మ చెరువులో కాపురం ఉంటున్న నవ్య లక్ష్మీ 20 బీటెక్ చదువుతోంది. శనివారం రాత్రి తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెంది వాష్మోలు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి బాధితురాలని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### కొళాయి కనెక్షన్ తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర -మదనపల్లి:** ఇంటి కొళాయి తొలగించిన వారిపై కఠిన చిన తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఇంటి యజమాని భాస్కర్ ఫిర్యాదు చేశారు. రామారావు కాలనీలో నివసించే గంగులప్ప కుమారుడు మాదిని భాస్కర్ గత 12 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నాడు. అయితే కొళాయి కనెక్షన్ వచ్చే ఇంటి వెనుక భాగమున పురంబోకు స్థలంలో అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించాలని ఆరోపించారు. కత్తి 25 రోజులుగా కుళాయి కనెక్షన్ తొలగించిన తగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు పిట్టలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నాకు విజ్ఞప్తి చేశారు. నేను పేదవాడిని దళితులని నా పట్ల వివక్ష చూపించిన తగదు అన్నారు.

### మళ్లీ సీఎం జగన్ పాలనే కావాలి !

**విశాలాంధ్ర - పీలేరు :** పార్టీలు చూడకుండా, కులాలు, మతాలు చూడకుండా పేద లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను అందజేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనే మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వాల్మీకిపురం ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్ అన్నారు. వాల్మీకిపురం పట్టణం నాయకవీధిలో ఆదివారం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, గృహసారథులు ఇంటింటా వెళ్లి గత టీడీపీ ప్రభుత్వ పాలనలో అమలు కాని ఎన్నికల హామీలు, వైసీపీ పాలనలో అమలు చేసిన హామీలను గురించి ప్రజలకు వివరించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, నాయకులు సైఫుల్లా, చికెన్ మస్తాన్, సాదిక్, షాహిద్,జవహర్, రహంతుల్లా, సమీ, ఇమ్రాన్, మజీద్, శివకుమార్ రెడ్డి, రమేష్ ,రమణ తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింలకు రంజాన్ తోఫా

**విశాలాంధ్ర- పీలేరు:-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియశీలక సభ్యులు జిల్లా కో ఆప్షన్ సభ్యులు షఫీ,(షఫీ పారాడైజ్ )పీలేరు ఉప సర్పంచ్ జీనత్ షఫీ పుణ్య దంపతుల చేతుల మీదుగా నిరుపేద ముస్లింసులకు,పంచాయితీ కార్మికులకు సుమారు నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువచేసే దుస్తులను పంపిణీ చేశారు. పీలేరు పట్టణంలోని ప్రకాశం రోడ్డులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఈ పుణ్య దంపతులు నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా ను కానుకలుగా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పంచాయతీ కార్మికులతో పాటు పట్టణములోని నిరుపేద ముస్లింలకు నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పుణ్య దంపతులు షఫీ, జీనత్ షఫీ లు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చాలామంది నిరుపేద ముస్లింలు కఠినమైన ఉపవాసదీక్షలో ఉంటారని వారిని ప్రత్యేకంగా మనకు ఉన్న దానిలో నిరుపేదలకు ఇవ్వడం ప్రతి సంవత్సరం తమకు ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు. పుణ్య దంపతులు షఫీ, జీనత్ షఫీ లకు పలువురు ముస్లిమ్స్ లు పట్టణ వైసీపీ నాయకులు, నేతలు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

### వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం: టీడీపీ

**విశాలాంధ్ర- గాలివీడు:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది శూన్యమని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఆయన మండలంలోని పేరంపల్లి పంచాయతీ పెడకంటి కొత్తపల్లి రెడ్డివారి పల్లెలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన డ్రిప్పులు, స్ప్రింకలర్లు, మోటార్లు,పైపులు, ఎరువులు వంటివి 90 శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరిగిందని తెలిపారు.ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా వంటి వాటిని అందించి రైతులను ఆదుకోవ డం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రైతుకు కూడా ఎలాంటి ప్రోత్సాహకాలను అందివ్వలేదని విమర్శించారు. రైతులను పట్టించుకోని ఈ ప్రభుత్వాన్ని ఓడించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారికి కూడా తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి,వెంకట శివారెడ్డి,టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి,రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టాలి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు:** వ్యవసాయ రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రారంభించి అధిక దిగుబడులు సాధించాలని కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు కోరారు. భారతీయ జనత పార్టీ పిలుపు మేరకు కిసాన్ మోర్చా దేశ వ్యాప్తంగా చేపట్టిన చిరుధాన్యాల వినియోగం పై ఆదివారం కెఆర్ ఖండ్రిక గ్రామ సమీపంలోని జయ ప్రకాష్ నారాయణ వర్మ గార్డెన్ లో తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ శీను మాట్లాడుతూ కొత్త పద్ధతులకు స్వస్తి పలికి పాత పద్ధతులను అలవాటు చేసుకోవాలన్నారు. రసాయన ఎరువులను తగ్గించాలని పేర్కొన్నారు.పాత పద్దతులను అవలంబిస్తే ఖర్చులు కూడా తగ్గిపోతాయన్నారు.అగ్రికల్చర్ సీనియర్ సైంటిస్ట్ మహేశ్వర రాజు కు,సుబ్బరాఘవరాజు, లక్ష్మీనరసింహరాజు లకు శాలువా కప్పి పూల మాలవేసి భగవద్గీత పుస్తకములు అందజేసి ఘనంగా సన్మానించారు. రైతులకు భోజన ఏర్పాట్లు చేశారు. జయప్రకాష్ నారాయణ వర్మ, శ్రీనివాసులు, చలపతి, శంకర్ రాజు, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, బాబు, శేఖర్, ప్రసాద్ రాజు,గజానంద వర్మ, విశ్వేశ్వర రాజు, సుహాసిని తదితరులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

### షరీఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**విశాలాంధ్ర- సుండుపల్లె :** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మం డలం బాగంపల్లికు చెందిన షరీఫ్ (గిడ్డు)కు 20 వేల ఆర్థిక సహాయాన్ని ఎన్ఆర్ఐ దేరింగుల సిద్దులయ్య వారి మిత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులుతో ఆదివారం అందజేశారు. సుండుపల్లి రాయచోటి మార్గమధ్యంలోని రాచంవాడ్లపల్లె దగ్గర ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో జరిగిన సంఘటనలో తల్లి, బిడ్డ, మృతి చెందడంతో కల్త చెంది ఎంతో బాధతో మాచిరేడ్డీగారిపల్లెకు చెందిన దేరంగుల సిద్దులయ్య ఎంతో గొప్ప మనసుతో 20 వేల రూపాయలు ఆర్థిక సాయంగా మండలంలోని టిడిపి నాయకులు ద్వారా తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ప్రసాద్ రాజు అలాగే పార్లమెంటు ఎస్ టి సెల్ అధ్యక్షులు రెడ్డి నాయక్, సీపీఐ నాయుకుడు విశ్వనాథ్ నాయక్, సుండుపల్లె మండల సీనియర్ నాయకులు దిలీప్ రాజు, మాచిరెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులు ఎల్వి రమణ, ఉపాధ్యక్షులు జయచంద్ర నాయక్, బాగంపల్లి యూసఫ్లు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగినది.

## ప్రాణాలు పోతున్నా చలనం రాదా?
### నిబంధనలకు తూట్లు.. మామూళ్ళ మత్తులో అధికారులు

**విశాలాంధ్ర-నందలూరు ::** మండలంలోని బస్టాండు పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న జి+4 భవనానికి అనుమతులు లేకున్నా నిబంధనను అతిక్రమిస్తూ నిర్మిస్తుంటే సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో ఎవరైనా భవనాలు నిర్మించుకోవాలంటే జి+2 వరకే అనుమతులు వున్నాయి. కాని నిబంధనలకు వ్యతిరేకంగా అంతకు అంత అంతస్థుల మేడలు కట్టుకుంటూ పోతూంటే పట్టీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడం చర్చనీయాంశమైంది. ఇన్ఛార్జి ఈవోఆర్డి ప్రసాద్కు విషయం తెలిసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నిర్లక్ష్య ధోరణి పనికిరాదని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు. అనుమతులకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న సంబంధిత యజమానికి నోటీసులు ఇచ్చినామంటూనే, భవన నిర్మాణ పనులు జరుగుతున్నా తదుపరి చర్యలు తీసుకోవడం లేదంటేనే అర్థం చేసుకోవచ్చని, ప్రజల సొమ్ముతో ప్రభుత్వం జీతాలు ఇస్తుంటే దానికి లోబడి విధులు నిర్వహించకుండా మ్యా మ్యాల కోసమే ఉద్యోగాలు చేస్తున్నట్లు అనిపిస్తోందని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఇటీవల ఓ మైనర్ బాలిక ఇదే భవనం నుండి కింద పడి మరణించడం జరిగింది. ఇప్పటివరకు బాలిక మరణం మిస్టరీగా వుంది. ఇలా ప్రాణాలు పోతూవున్నా అధికారులలో చలనం ఎందుకు లేదని, నిబంధనలకు వ్యతిరేకంగా భవనాలు నిర్మిస్తున్నా చూస్తూనే వుండిపోతారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం యిస్తున్న జీతాల కంటే అధికారులకు మ్యామ్యా లే ఆదాయ వనరుగా మారిందని, జిల్లా అధికారులు స్పందించి వెంటనే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## జెసిబి బోల్తా - డ్రైవర్ పరిస్థితి విషమం

**విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :** జెసిబి వాహనం బోల్తా పడి డ్రైవర్ తీవ్రంగా గాయపడిన ఘటన కురబలకోట మండలం తిట్టు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు... మదనపల్లి మండలం కోళ్లబైలు గ్రామం మేకల వారి పల్లి లో ఉండే రైతు రాము వ్యవసాయ పొలంలో సదులు చేయడానికి ఆదివారం రామసముద్రం మండలం, రాజులూరుకు చెందిన చిన్నమరాజు కొడుకు శ్రీనివాసులురాజు(30) తన జేసీబికి డ్రైవర్ గా పనిచేస్తాడు.. మదనపల్లి కోళ్లబైలు మేకలవారిపల్లి రైతు కృపలకోట మండలం తిట్టు సమీపంలోని గొట్టపాలెం కొండపై ఉంది అక్కడ జెసిబి తో భూమి సదును చేస్తుండగా జెసిబీ అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయితే అతని పరిస్థితి మరింత విసమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి వెళ్లాలని డాక్టర్లు సూచించగా కుటుంబీకులు అతన్ని వెంటనే బెంగుళూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మనం సేవలు మరింత ఉధృతం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** మనం సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవలు మరింత ఉధృతంగా చేస్తామని మనం సంస్థ నూతన అధ్యక్షులు చింతం రెడ్డిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. 2023-25 సంవత్సరాలకు సంబంధించి నూతన కమిటీ ఎన్నిక కోసం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులుగా చింతం రెడ్డి భూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా దేవేంద్ర రెడ్డి, కార్యదర్శి గా గాజుల మహమ్మద్ అర్షద్,ఉప కార్యదర్శి గా రాపూరి ఆంజనేయులు, కోశాధికారి గా కొత్త రెడ్డయ్య శెట్టి, ఉప కోశాధికారి గా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు గా మోడెం రవిశంకర్, మునిపల్లె గంగయ్య,షేక్ అబ్దుల్ రజాక్, కొత్త సురేంద్ర, మారేం వెంకట్రామి రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పూర్వ కమిటీ, మిత్రులు, దాతల సాయ, సహకారములతో మనం సామాజిక సేవాసంస్థ ను మెరుగైన సేవా కార్యక్రమాలతో పాటు, అకుంఠిత దీక్ష తో అభివృద్ధి పథంలో కి ముందుకు నడుపుతామని ప్రమాణం చేశారు.

## ఇకపై మా కులం "బీసీ"

- బీసీ జేఏసీ నాయకుల ప్రతిజ్ఞ
- మా ఓట్లు 70 శాతం మాకందే నిధులు సగమే
- 15 శాతం కూడా లేనివారికి అందే నిధులు 80 శాతం బోనస్ గా భూములు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** స్థానిక జగదాంబ సెంటర్ లోని వైష్ణవి స్టడీ సెంటర్ లో జరిగిన నియో జకవర్గపు బీసీ జేఏసీ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ కులాలు ఏవైనా మేమంతా బీసీ లమేనని మాలోని లోపాలను సరిదిద్దుకుని రాయచోటి నియోజకవర్గంలో బలమైన నిర్ణయాత్మక రాజకీయ శక్తిగా ఎదుగుతామని ప్రకటించారు. ఈ సమావేశంలో నియోజకవర్గపు బీసీ నాయకులు, బీసీ ఉద్యోగులు, బీసీ మేధావులు మరియు వివిధ కుల సం ఘాల నాయకులతో బిసి కులాల ఐక్యవేదిక ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు టి.నాగేశ్వరరావు వాల్మీకి (హెచ్.ఎం) మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాండ్ల రెడ్డివర ప్రసాద్,రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎకిల రామాంజనేయులు, వడ్డెర మేధావుల ఫోరం కన్వీనర్ కె.జీవానందం మాట్లాడారు. రాయచోటిలో బీసీ ల ఓట్లు డెబ్బై శాతానికి మించి వున్నప్పటికీ గత ఏడు దశాబ్దాలుగా నిధులు, నియామకాలు,రాజకీయ ప్రాధాన్యతకు నోచు కోలేకపో యామన్నారు. ఇన్నాళ్లు రాజకీయ పార్టీలు తమ స్వార్థరాజకీయ ప్రయోజనాలకోసం బీసీ కులాలను విడదీసి పబ్బంగడుపుకున్నాయని ఇక నుండి మా అందరి కులం ఒకటేనని అది "బిసి"అని వారన్నారు. త్వరలో రాయచోటి కేంద్రంగా బీసీ బహిరంగ సభను ఏర్పాటు చేసి మా సత్తా చాటుతామన్నారు. బీసీ కమ్యూనిటీ హాలు ఏర్పాటు తో పాటుగా, అధికసంఖ్యలో బీసీ ప్రజా ప్రతినిధులను ఐక్యతతో సాధిస్తామన్నారు. బీసీ లకు ఎక్కడ ఎలాంటి సమస్య ఎదురైనా ఐక్యంగా పోరాడతామని ప్రకటించారు. అడహక్ కమిటీ ఏర్పాటు: బీసీ కులాల జేఏసీ అధ్వర్యంలో అడహక్ కమిటీని ప్రకటించారు. ఇందులో సభ్యులుగా హెడ్ మాస్టర్ నాగేశ్వరరావు వాల్మీకి, శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాండ్ల రెడ్డివరప్రసాద్,రజక సంఘం నాగరాజు,అడ్వకేట్ ఎకిల రామాంజ నేయులు, ఎకిల వీరాంజనేయులు, ప్రజానాట్య మండలి భాస్కర్ యాదవ్, వడ్డెర మేధావుల ఫోరం జీవానందం,రజక సంఘం అధ్యక్షుడు రమేష్,వడ్డెర సంఘం నాగరాజు,టీచర్ ఆంజనేయులు నాయీబ్రాహ్మణ సూరిబాబు, బీసీ సంక్షేమ సంఘం ఆర్.రామచంద్ర ఉన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్‌కు యోగా రత్న పురస్కారం

**విశాలాంధ్ర-కాశినాయన :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులుని ఓసి సంఘర్షణ సమితి వారు గుర్తించి 2023 ఉగాది పండుగను పురస్కరించుకొని యోగారత్న పురస్కారం అవార్డుకు ఎంపిక చేసినవిషయం అందరికి తెలిసిందేనని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు. ప్రజలే నా దేవుళ్ళు ప్రజాస్వామ్యమే నా దేవాలయంగా భావించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా మానసికంగా ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా గ్రామాల్లో దేవాలయాలు కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని సత్సంగాలు ఆధ్యాత్మిక మాటలు ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతోటి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడం ప్రజలు సుభిక్షంగా పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ పంటతో మానవాళి ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని యజ్ఞ యాగాదులు చేపించడం యువతకు దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువత తను జీవిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి వే కాకుండా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఓసి సంరక్షణ సమితి వారు ఈ అవార్డును ఈ రోజు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు ఓసి సంఘర్షణ సమితి పదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగం సదాశివరెడ్డి, హెచ్ ఎన్ మంజునాథరెడ్డి గ్లోబల్ రెడ్డి సంఘం వ్యవస్థాపకులు బెంగళూరు, కమలాపురం శ్రీదేవి న్యాయవాది, డాక్టర్ వీర మురళీధర్ రెడ్డి వివిఎంఆర్ రెడ్డి ఫౌండేషన్ నందికొట్కూర్, సీనియర్ పత్రిక విలేఖరి గురువు రెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ షేక్ రఫీ భద్రాచలం, అస్లాం మెహది మస్కతి డైరీ క్రికెట్ క్లబ్ హైదరాబాద్, సయ్యద్ నాసిర్ ఉల్ హక్ ఓసి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సలహాదారులు, బుట్టెంగారి మాధవరెడ్డి రెడ్డి జాగృతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ రవికుమార్ ఉపసంచాలకులు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పరిశ్రమల శాఖ ఆంధ్రప్రదేశ్ గౌరవ పెద్దల చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు ఓసి సంఘర్షణ సమితి వ్యవస్థాపకులు సింఘం సదాశివారెడ్డి గారికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరుపున బి యస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డ్ అందుకున్నందులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారన్నారు.

## చిరుధాన్యాలు తినండి.. చింతలేకుండా జీవించండి

ప్రకృతి వ్యవసాయం ఉత్తను మహిళ రైతు సూరం శ్రీదేవి

**విశాలాంధ్ర-రామాపురం :** చిరుధాన్యాలు తిని చింతలేకుండా జీవించండి అని ఉత్తమ మహిళా రైతు సూరం శ్రీదేవి అన్నారు ఆమె ఆదివారం మండలంలోని రాచపల్లె గ్రామం ఎగువ ఉప్పరపల్లెలో శ్రీనివాసులు అనేరైతు సాగు చేసిన రాగి పంటను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మన పెద్దలు చిరు దాన్యాలయిన రాగులు, కొర్రలు, సజులు, జొన్నలు విరివిగా పండించి ప్రజలు వీటిని తిని ఎలాంటి రోగాలు లేకుండా ఆరోగ్యపరంగా ఉండేవారని ఇప్పుడు చిరుదాన్యాలు మరిచి పాలిష్ బియ్యానికి అలవాటు పడి, ఆరోగ్యపరంగా అనేక రోగాలకు (బిపి, ముగురు, గ్యాస్ ట్రబుల్, గుండెపోటు), లోనైనారని ఇప్పుడు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆహార దినుసుల్లో తిరిగి చరుదాన్యాలను సాధారణ వస్తువులతోపాటు స్కూల్లో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్నం భోజనంతో పాటు రాగిజావ ఇవ్వడం జరుగుతున్నదని. కనుక చిరుదాన్యాలకు ప్రభుత్వము ప్రోత్సాహం తీసుకొంటున్నాదని. కనుక రైతులందరు చిరుదాన్యాలు పండించి చిరుదాన్యాలతోపాటు ఆకు కూరలు, ఆవాలు, గోంగూర, మెంతిఆకు ఇలాంటి పంటలు పండించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో రైతులు స్వయం సహాయక సభ్యులు పాల్గొనడం జరిగింది.

## శరవేగంగా వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్,జిమ్ సెంటర్ల ఏర్పాటు

- ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషితో నెరవేరనున్న రాయచోటి పట్టణ ప్రజల కల

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాయచోటి నియోజకవర్గం అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో పట్టణంలోని కొత్తపేట రామా పురంలో గల డైట్ హాస్టల్ ఆవరణంలో ప్రజలు, పిల్లలు, యువకుల సౌకర్యార్థం శరవేగంగా వాకిం గ్ ట్రాక్,చిల్డ్రన్స్ పార్క్,జిమ్ సెంటర్లు రూపుదిద్దు కుంటున్నాయి. రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లాకు కేంద్రంగా ఏర్పడినప్పటి నుండి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పట్టువదలని విక్రమా ర్కుడిలా కృషి చేస్తూ,నిరంతరం శ్రమిస్తూ రాయచోటి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో డైట్ హాస్టల్ ఆవరణంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడమే కాకుండా ట్రాక్ కు ఇరువైపులా లైటింగ్ సిస్టం,సీసీ కెమెరాల ఏర్పాటు,చిల్డ్రన్స్ పార్క్,ఓపెన్ జిమ్ సెంటర్ల నిర్మాణం పచ్చదనం ప్రతిబింబించేలా అత్యంత సుందరంగా పట్టణ ప్రజలకు మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం డైట్ హాస్టల్లో వాకింగ్ ట్రాక్,చిల్డ్రన్స్ పార్క్,జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడంపై పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కండక్టర్ మధుసూదన్ నిజాయితీకి అభినందనలు

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** బద్వేలు ఆర్టీసీ డిపోకి చెందిన కండక్టర్ బొజ్జా మధుసూదన్ విధులు నిర్వహిస్తున్న సందర్భంగా బస్సులో రూ.1,80,000 (అక్షరాలా ఒక లక్ష ఏనభై వేల రూపాయలు) దొరకడంతో బద్వేలు సీఐకి ఆర్టీసీ డిపో మేనేజర్ లకు డబ్బులు అందించడం జరిగింది. కండక్టర్ మధు నిజాయితీ పట్ల అభినందనలు తెలిపారు. విషయం తెలియడంతో పోరుమామిళ్ల గిరినగర్ కు చెందిన యువకులు ఆధ్వర్యంలో కండక్టర్ మధు సూదన్ ని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ శాస్త్రం ఉపన్యాసకులు పొట్టిపోగు జాన్సన్, మనోజ్ సాగర్ ఎమ్మార్పియస్ జిల్లా కన్వీనర్, బొజ్జ ప్రతిప్ (బాబీ) పొట్టి పోగు విజయ్, సగిలి వినీత్, పి రాజేష్, పి వినయ్, బి బన్నీ, గిరినగర్ యువత అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

## విద్యుత్ స్తంభంలో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

**విశాలాంధ్ర - రాజంపేట:** రాజంపేట నుండి రాయచోటికి వెళుతున్న ఆర్టీసీ బస్సుకు ఎదురుగా వస్తున్న కారు అధిక వేగంతో రావడంతో కారును తప్పించ బోయి ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభానికి మధ్యలో ఇరుక్కు పోయింది. బస్సులో ప్రయా ణిస్తున్న ప్రయాణి కులకు ఎటు వంటి ప్రాణ సంఘటన జరగకుండా చోదకుడు మెలుకువ పాటించారు. రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్తంభం ఉండటం వల్లనే ఈ సంఘటన జరిగిందని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు, ఆర్టీసీ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి బస్సును పక్కకు తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేశారు. విద్యుత్ అధికారులు రోడ్లకు అడ్డంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను పక్కకు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా 53వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- ఇందిరా గాంధీ ఆశయాల సాధనకై పోరాడాలి
- ఏపీ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ జంగా గౌతం పిలుపు

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు పట్టణం లోని అంబేద్కర్ కూడలిలో ఎన్ఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భం గా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్య క్షులు మద్దెల అమృత్ తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం పాల్గొన్నారు. పీలేరుకు విచ్చేసిన జంగా గౌతంకు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి ,ఎఐసిసి మెంబర్ శంకర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర రెడ్డి ,ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం , ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ మాట్లాడుతూ మతోన్మాద, ఫాసిస్టు భావజా లంతో ఉన్న బీజేపీ, సంఘ్ పరివార్, ఏబీవీపీ లాంటి సంఘాల వెన్నులో వణుకు పుట్టించేలా 1971 ఏప్రిల్ 9న ఇందిరాగాంధీ నాయకత్వంలో ఎన్.ఎస్.యూ.ఐ ఆవిర్భా వించి, అంబేద్కర్లు కలలు కన్న స్వరాజ్యం కోసం, అసమానతలు లేని విద్యా విధానం కోసం, సేచ్ఛా స్వాతంత్రాల కోసం ఎన్.ఎస్.యూ.ఐ నిర్విరమంగా పోరాడుతోందన్నారు. ప్రస్తుతం బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత అనేక ఫాసిస్టు చట్టాలను చేస్తూ,ఒకవైపు దేశాన్ని, దేశ ప్రజానీకాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తోందన్నారు.మరోవైపు విద్యావ్యవస్థను మార్పు లు, సంస్కరణల పేరుతో మనువాదాన్ని అమలు చేయడానికి చూస్తోందన్నారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విశ్వవిద్యాలయాలను,విద్యా సంస్థలను,బ్రాహ్మణ అగ్రహారాలుగా తయారు చేస్తూ ఏ మనుధర్మ శాస్త్రమైతే వేదాలు చదివిన వారి నాలుకలు కోయమన్నదో,వేదాలు విన్న వారి నోటిలో సీసం పోయమన్నదో,వేల ఏళ్లుగా ఆ విద్యతో,అంటరానితనంతో, అసమానతలతో కూడిన సమాజాన్ని కోరుకున్నదో,అలాంటి సమాజ నిర్మాణం కోసం తీసుకువస్తున్న మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యతను ఎన్.ఎస్.యూ.ఐ తన భుజాలపై వేసుకుని పోరాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ. ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్,పీలేరు నియోజకవర్గ ఎన్.ఎస్.యూ.ఐ ఉపాధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టీడీపీ నిరసన

**విశాలాంధ్ర-పీలేరు:** నేడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టీడీపీ నిరసన కార్యక్రమాన్ని చేపట్లనున్నట్లు పీలేరు మండలం టిడిపి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తు టీడీపీ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు జరుగు తున్నా యని, ఈ నేపథ్యంలో కేంద్ర పార్టీ ఆదేశాలు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు పీలేరు మండలం లో విద్యుత్ ఛార్జ్ పెంపుపై నిరసన తెలుపుతామన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకి తిరుపతి రోడ్ కోటపల్లి సర్కిల్ దగ్గరకి చేరుకొని.అక్కడ నుండి తిరుపతి రోడ్డు లోని కరెంట్ సబ్ స్టేషన్ ఏ డి నిరసన తెలియజేస్తూ వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో వివిధ పదవులలో ఉన్న నాయకులు, అనుబంధ విభాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జగనన్న మా భవిష్యత్తు అయితే జనం భవిష్యత్తు అంధకారమే

-పోతుగుంట రమేష్ నాయుడు

- బిజెపిలో 50 మంది యువకులు చేరిక



**విశాలాంధ్ర - రాజంపేట:** జగ నన్న మా భవిష్యత్తు అయితే జనం భవిష్యత్తు అంధకా రమే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. ఆది వారం బిజెపి కార్యాలయంలో రూరల్ మండలానికి సంబంధించి సుమారు 50 మంది యువకులు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరడం చాలా శుభ పరిణామం అని రాబోయే రోజుల్లో యువతదే భవిష్యత్తు అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాక ముందర ఊరు వాడ తిరుగుతూ నేను ఉన్నాను నేను విన్నాను అని కల్లబొల్లి మాటలు చెప్పి యువకులకు జాబ్ క్యాలెండర్ ప్రతి సంవత్సరం ప్రకటిస్తానని చెప్పి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి మాట తప్పిన ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి మంచి చేయడానికి మంచి చేయకపోగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగస్తులు యువత రైతులు అందరూ అసంతృప్తిగా ఉన్నారని కేవలం బటన్ నొక్కడం డప్పు కొట్టుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధి శూన్యమని ఇప్పుడు ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని వారన్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారిలో నగొలు శశిధర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్.హరి,.నరేష్ రాజు .రెడ్డి .బాసు తేజ . నవీన్ . హర్ష వర్ధన్ . చందు .వెంకట రమణ .అరుణ్ .రమణ .నవీన్ అర్జున్ . కిట్టు తదితర యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి పట్టణ కార్యదర్శి పి. రమణ, పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ పాల్గొన్నారు.

## పీలేరు డిపో నుంచి కాణిపాకం నుండి శ్రీశైలం సర్వీస్: బండ్ల కుమార్

**విశాలాంధ్ర-పీలేరు:** ప్రతి రోజు పీలేరు డిపో నుంచి కాణిపాకం నుండి శ్రీశైలం సర్వీస్ నడపడం జరుగుతుందని పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పీలేరు డిపో వారు కాణిపాకం నుండి శ్రీశైలం నకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ నేటి నుండి నడపబడుపబడుతుందని పీలేరులో ఉదయం 5 గంటలకు బయలు దేరి చిత్తూరు మీదుగా కాణిపాకం కు వెళ్లి తిరిగి 6.45 కు కాణిపాకం నుండి బయలు దేరి పీలేరు కు 8.00 గంటలకు వచ్చి 8.30 గంటలకు కడప -పోరుమామిళ్ళ మీదుగా శ్రీశైలం బయలు దేరి సాయంత్రం 6.30 గంటలకు శైలం చేరుతుందని తెలిపారు.మరుసటి రోజు శ్రీ శైలంలో ఉదయం 7.30 గంటలకు బయలుదేరి కడప మీదుగా పీలేరు కు సాయంత్రం 5.30 గంటలకు చేరి కాణిపాకం నకు సాయంత్రం 7.00 గంటలకు చేరును. కాణిపాకం నుండి చిత్తూరు మీదుగా పీలేకు చేరునని తెలి పారు. పీలేరు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకొని శ్రీ శైల మల్లిఖార్జున స్వామి, కాణిపాక వరసిద్ధంగా వినాయక స్వామి కృపకు పాత్రులు కావాలని డిపో మేనేజర్ బండ్ల కుమార్ అన్నారు.

## దేశానికే రైతన్న వెన్నెముక

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** దేశానికే రైతన్న వెన్నెముక అని అసెంబ్లీ కన్వీనర్ అరమటి శివంగి రెడ్డి అన్నారు. భారతీయ జన తా పార్టీ ఆవిర్భావ దినోత్స వం ను పురస్కరిం చుకొని ఆదివారం మండల పరిధిలోని దిగువ అబ్బవరం పంచాయితీ నక్కవాండ్ల పల్లి అయన అధ్వర్యంలో అన్నదాతలకు చిరుధాన్యాలు వినియోగం,సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శివగంగిరెడ్డి మాట్ల డుతూ చిరుధాన్యాల తోనే ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. గతంలో అన్నదాతలు చిరుధాన్యాలు విరి వీరిగా పండించే వారని, కాలానుగుణంగా పంట పండించడం చాలా వరకు తగ్గిందని, ప్రస్తుత పరిస్థితులలో చిరుధాన్యాలు పండిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదిశగా రైతులలో అవగాహన కల్పించడంతో పాటు పంటల సాగుకోసం బీజేపీ చేయూత నిస్తుందన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు వెంకట్రామ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, చిన్నమండెం అధ్యక్షులు జయశంకర్,అన్నమయ్య జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నాగభూషణం, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రామచంద్ర, నాయకులు వెంకటరమణ, అన్నదాతలు చినప రెడ్డి,పాపిరెడ్డి గారి సుబ్బారెడ్డి,శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం నమాజ్ పూర్తి అయిన తరువాత వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి అధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం వలన పుణ్యం వస్తుందన్నారు.కొల్లం గంగిరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ అన్వర్ భాష, కరీముల్లా, రౌఫ్, అబ్దుల్ సలాం, మస్తాన్,కాలేష, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఇఫ్తార్ విందులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇఫ్తార్ విందు కు హాజరైన వారిని అదుపు చేయడం సాధ్యం కాలేదు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- మాసాపేట మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** పవిత్ర రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.ఆదివారం సాయంత్రం మాసాపేటలో షాహి మున్వర్ మసీద్(పాత మసీద్)వాటర్ ట్యాంక్ వీధిలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వయంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొని మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. పవిత్రమైన దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తారని, ఇస్లాం శాంతి, ప్రేమ ప్రేమ, దయాగుణాలను ప్రభోధిస్తుందని అన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజలు ఐక్యమత్యంతో ఉంటూ మతసామరస్యాన్ని చాటాలని ప్రసాద్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్బార్ భాష, మలిగెల బాషా, షఫీ, అల్లబకష్, ఈనాయతుల్లా, సిద్దూ హుస్సేన్, ముత్తుకూరు రఫీ, జామాల్, సర్దార్, వేంపల్లి ఖాదర్ బాషా, చప్పలి షమీర్, బాబయ్య, ఖాదర్ వలీ, రజాక్, పీరు, మమ్మద్, మస్తాన్, సంచుల ఖాదర్ బాషా, మసీదుల కమిటీ సభ్యులు మౌలా, బాబా, రఫి, పక్కీర, అజంతుల్లా, మగ్ బూల్, కలీముల్లా, సుభాహాన్ సాబ్,దర్బార్ వలీ, మయూనా ఇర్షాద్ ఖాన్, ఖాదర్ హుస్సేన్, మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా,ఖాదర్ బాస్, లారీ బాషా,నవాజ్, మాజీ ఎంపీటీసీ ఖలీల్, కరామత్, వెల్డింగ్ రఫీ, అఫ్రోజ్, మస్తాన్, సాదక్, ఫిరోజ్, కుదా హఫీజ్ మునాఫ్, కయ్యూం, ఒదేదు అన్వర్, స్థానిక టీడీపీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు, కొట్టే శ్రీనివాసులు, సుగవాసి జానకి రామ్, రాయుడు,సుగవాసి పాల, కదిరి రామమూర్తి, అయవారయ్య, కొట్టే శేఖర్,సత్య,బలరాం, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

## మారెమ్మ అమ్మవారి బోనాలు ఉత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప నగరంలోని ఆలంఖాన్ పల్లెలో వెలసిన జగన్మాత భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ శ్రీ మారెమ్మ అమ్మ వారి నిండు కుండ బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకులు మన్మోహన్ రెడ్డి, జయరామి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉదయకాలం నుండి అమ్మవారికి మొక్కుబడులతో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి భక్తులు బోనాల సమర్పించి అన్నదానం చేపట్టారు. ఆదివారం ఈ సందర్భంగా టీడీపి సీనియర్ నాయకులు మన్మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆ అమ్మవారి దయవల్ల లోకంలోని ప్రజలందరూ సల్లగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు అనంతరం జూనియర్ కేటగిరి సీనియర్ కేటగిరి వృషభ రాజులచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వృషభ రాజులకు మొదటి బహుమతి 60 వేలు, రెండో బహుదిగా 40వేలు, మూడో బహుమతిగా 30 వేలు, నాలుగో బహుమతిగా 20 వేలు, 5 బహుమతిగా 10 వేలా రూపాయలు బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ రెడ్డి, మౌర్య ముని కుమార్ రెడ్డి, రాఘవరెడ్డి, చర్ల బ్రదర్స్ జయరాం రెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి లు కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐ టీడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహ మృతికి సాయినాథ్ శర్మ సంతాపం

**విశాలాంధ్ర -కమలాపురం :** కడప పార్లమెంటు ఐ టీడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహ ఆకస్మిక మృతికి దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ కి పార్లమెంట్ పరిధిలో నరసింహ విశేష సేవలు చేసారని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసింహ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలన్నారు. వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నరసింహ సతీమణి వారి తండ్రి నరసింహులు వారి కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

## సేంద్రియ వ్యవసాయం, సిరి ధాన్యాలు వాడకంపై అవగాహన సదస్సు

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి

**విశాలాంధ్ర - మైదుకూరు :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ ఆరో తేదీ నుండి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ వరకు సామాజిక న్యాయవారోత్సవాలు పేరిట భారతీయ జనతా పార్టీ రోజు ఒక సేవా కార్యక్రమం చేయవలెనని నిర్దేశించినది. అందులో భాగంగా ఆదివారం చిరుధాన్యాల వాడకము, ప్రకృతి వ్యవసాయం గురించి ప్రజలకు అవగాహన సదస్సు మైదుకూరు బిజెపి ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.అని కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు,రైతులు సంపూర్ణమైనటువంటి ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశంతో, భవిష్యత్ తరాల వారు బీపీ, షుగర్,కీళ్ల నొప్పులు,మోకాళ్ళ నొప్పులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ చిరుధాన్యాల వాడకం పెంచాలని సంకల్పించినదని అన్నాడు. ప్రజల ఆరోగ్యాన్ని, భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడాలని ఉద్దేశం ఒక భారతీయ జనతా పార్టీకే ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. రసాయనాలు వద్దు సేంద్రియము ముద్దు, సిరి ధాన్యాలు వాడండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి అనే నినాదాలు చేస్తూ రైతు

సోదరులందరిని చైతన్యపరిచాడు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక రైతు వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అమలు చేయకుండా తుంగలో తొక్కిందన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి మైదుకూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సుబ్బరాయుడు ని మరియు పదిమంది రైతులను సన్మానించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించినటువంటి బొప్పాయి, జామ, నిమ్మ మొదలగు పండ్లను ప్రదర్శించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు హరికుమార్ బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, రామకృష్ణ మైదుకూరు బిజెపి టౌన్ ప్రెసిడెంట్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మహేశ్వర్ రెడ్డి,లక్ష్మయ్య,, రఘునాథరెడ్డిలు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు,, బిజెపిలో వివిధ రకాల బాధ్యత కలిగిన వారు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పై ప్రజలు విశ్వాసం కోల్పోయారు

**విశాలాంధ్ర-రామాపురం:** 2019లో ప్రజలు నమ్మి వైసీపీ ఓట్లు వేసి గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డి పై ప్రజలలో విశ్వాసం కోల్పోయారని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్. రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీలోని వెంకటరెడ్డి గారి పల్లి. హరిజనవాడ. భైనేని హరిజనవాడ. చిట్లూరు పంచాయతీలోని చిట్లూరు కస్బా. మాలపల్లి .రాఘవ రెడ్డి గారి పల్లి. గ్రామాల్లో ఆదివారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ఆర్. రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రతి గ్రామంలో ప్రజలు మహిళలు పూల మాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలు గురించి ఆయన ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని తానను రాయచోటి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలనీ ప్రజలను ఆయన కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయనీ అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరగలేదని సంక్షేమ పథకాల పేర్లతో వైసీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి కోట్లు కోట్లు దోసుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతానే యువతకు నిరుద్యోగ ఉపాధి వ్యవసాయ డ్వాక్రా తదితర సంక్షేమ పథకాలు అన్ని కల్పిస్తానన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు. విద్యుత్ దీపాలు .డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించామని తద్వారా గ్రామాలు అభివృద్ధి

చెందాయిఅని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర వనరులు ఇసుక మాఫియా. భూకబ్జాలు. గంజాయి వ్యాపారాలు. వైసిపి నాయకులు చేస్తున్నా రన్నారు. చుక్కల భూములు. బీడీగా ఉన్న భూములను ఇవన్నీ వైఎస్ఆర్సిపి నాయకులు దోసుకుంటున్నారని ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంటే ప్రజలు ఊహించలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే నాలుగు మెతుకులకు 36 మెతుకులు పైన ట్యాక్సు ప్రజల పై. భారం మోపుతున్నారు అన్నారు. ప్రజలకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా న్యాయం ప్రజలకు జరగలేదని అబద్ధాలతోనే నాయకులు బతికే పరిస్థితులు ఉన్నారన్నారు. ఇంకా పై ప్రజలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని. వార్ల నాయకులను. నమ్మరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎం రమేష్ రెడ్డి గాజుల ఖాదరబాషా టిడిపి నాయకులు. నరేంద్ర కుమార్ రెడ్డి. సురేంద్ర రెడ్డి. రాంబసి రెడ్డి. నందలూరు వెంకట్రామిరెడ్డి. రామకృష్ణ గౌడ్. నాగభూషణ్ రెడ్డి గూడే రెడ్డి బాబు. వీరాంజనేయ నాయుడు. అమర్నాథ్ రెడ్డి. కిరణ్ కుమార్ నాయుడు. భాస్కర్ నాయుడు. బాబు. శ్రీనివాసులు. రామసుబ్బారెడ్డి. గంగాధర్. వెలిగిలు వెంకటేశు. ఓబులేసు రెడ్డయ్య జయరాం రెడ్డి భవనం వెంకటరామిరెడ్డి. పట్టాభి రెడ్డి. రవి శంకర్ రెడ్డి. సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.